బీఆర్ఎస్ నగర కార్యదర్శిగా మోజస్

ముషీరాబాద్, అక్టోబర్ 16: బీఆర్ఎస్ నగర కార్యనిర్వాహక కార్యదర్శిగా రాంనగర్ డివిజన్ రావులపాటి మోజస్ నియమితులయ్యారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోజస్ ఇదివరకు బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా, డివిజన్ అధ్యక్షుడిగా పని చేశారు. ఈ సందర్భంగా మోజస్ మాట్లాడుతూ అన్నివర్గాలను కలుపుకొని పార్టీ పట్టితకు కృషిచేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడంతోటు ప్రజల పక్షాన, సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని అన్నారు. తనను నగర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆకట్టుకున్న చిత్రప్రదర్శన

కొండాపూర్: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ స్కల్ప్చర్ అండ్ పెయింటింగ్ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన 'ఏ న్యూ బిగినింగ్' పెయింటింగ్స్, స్కల్ప్చర్, ప్రింట్, ఇన్‌స్టాలేషన్స్ ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నది. ప్రదర్శనలో వర్సిటీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు(16 మంది) వేసిన పలు చిత్రాలతో పాటు ఇన్‌స్టాలేషన్స్, స్కల్ప్చర్స్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పారిశుధ్యంలో కార్మికులే కీలకం

పారిశుధ్య కార్మికులకు రిక్షాలను అందజేస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, అక్టోబర్ 16: పారిశుధ్యంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. బుధవారం అడ్డగుట్ట లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద శానిటేషన్ అధికారులతో కలిసి ఆమె పారిశుధ్య కార్మికులకు చెత్తను సేకరించే రిక్షాలతోపాటు పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలు కూడా బాధ్యతగా నడుచుకోవాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. వాహనాల అందజేతతో చెత్త తొలగింపు మరింత సులభమవుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, శానిటేషన్ డీఈ వెంకటేశ్వర్లు, రాంకి సెక్షన్ ఇన్‌చార్జి దశరథ్, జవాన్ కామరాజు, ఎస్ఎఫ్ఐలు గబ్బర్, గణేశ్, అఖిల్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ రిక్షాల పంపిణీ

సికింద్రాబాద్: పారిశుధ్య సమస్యలు రాకుండా చూడాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. సీతాఫల్‌మండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను బుధవారం ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈఈ వెంకటేశ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు వ్యక్తిగత సహాయకుడు రాయభాగి గోపాల్, బీఆర్ఎస్ నాయకులు అశోక్, లక్ష్మి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలించే వాహనాలు అందజేత

బన్సీలాల్‌పేట్: మట్టి, చెత్త, నిర్మాణ వ్యర్థాలను తొలగించేందుకు జీహెచ్ఎంసీ ద్వారా మంజూరైన రెండు కొత్త లారీలను బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత ప్రారంభించారు. శానిటేషన్ విభాగం డీఈ ధర్మారెడ్డి, డీఈఈ ఆంజనేయులు, ఏఈ రాకేశ్, ఫీల్డ్ ఆఫీసర్ సౌజన్య, బీఆర్ఎస్ నాయకుడు కె.లక్ష్మిపతి, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యత

ఉస్మానియా యూనివర్సిటీ: పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరు బాధ్యతగా భావించాలని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి అన్నారు. బుధవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పరిశుభ్రత హైద్రాబాద్-వారసత్వ వ్యర్థాలు తొలగింపు పేరుతో 21 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమాన్ని డిప్యూటీ మేయర్ ప్రారంభించారు. నవంబర్ 8వ తేదీ వరకు స్వచ్ఛత కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో వాహనాల అందజేత

క్యాంప్ కార్యాలయం వద్ద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్

నూతన వాహనాలను ప్రారంభిస్తున్న బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత

సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ హేమ

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్వీ నేత సురేశ్

చిక్కడపల్లి, అక్టోబర్ 16: బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు మిద్దె సురేశ్ బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశానుసారం నిరంతరం ప్రజలపక్షాన ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతానని మిద్దె సురేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ముత్యాలమ్మ ఆలయంలో శాంతిహోమం

మారేడ్‌పల్లి, అక్టోబర్ 16: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం కలశస్థాపన, శాంతి చండీ హోమాలు జరిగాయి. స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు వంశాతిలక్ ఆలయం ముందు మౌన దీక్షను చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించి ఆలయ కమిటీ, బస్తీవాసులకు మద్దతు తెలిపారు.

ఆలయంలో హోమం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొంత దీపిక, మహిళలు

పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

సనత్‌నగర్ డివిజన్ మోడల్‌కాలనీలో పారిశుధ్య పనులు చేపడుతున్న జీహెచ్ఎంసీ సిబ్బందికి మోడల్‌కాలనీ వయోధికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ ఆసరా కమిటీ ఉపాధ్యక్షుడు జేఎస్టీ శాయితో పాటు మోడల్‌కాలనీ వయోధికుల సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్, రాజేశ్వరి, నాగమణి, సుబ్బారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతియేటా కాలనీలో విధులు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బందికి వయోధికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా అందజేశామని ఆసరా కమిటీ ఉపాధ్యక్షుడు శాయి తెలిపారు.

– అమీర్‌పేట్, అక్టోబర్ 16

అన్నదానం..

చిక్కడపల్లి, అక్టోబర్ 16: ప్రతిఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేశ్‌ముదిరాజ్ అన్నారు. చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా ముగింపు ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి శాంతిపూజ, అన్నప్రసాద వితరణ చేశారు. కమిటీ సభ్యులు గణేశ్‌ముదిరాజ్, విన్నుముదిరాజ్, కిరణ్, రవి, ధీరజ్, సాయికృష్ణయాదవ్, శ్రీనివాస్, రాము, దినేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పద్య నాటకోత్సవాలు

పద్యనాటకోత్సవంలో కళాకారులు

ముషీరాబాద్, అక్టోబర్ 16: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన పద్య నాటకోత్సవాలు పలువురి అకట్టుకున్నాయి. యుద్ధం-తధ్యం పౌరాణిక పద్య నాటకం పలువురి రంజింపజేసింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సాహితీవేత్త డాక్టర్ ఎంకే రాము పాల్గొని కళాకారులను సత్కరించారు. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లంక లక్ష్మినారాయణ, ఉమర్‌ఖాన్, వెంకట్‌రావు, జోన్నలగడ్డ శ్రవణ్‌కుమార్, టి.రాజబాబు, పిల్లుట్ల లక్ష్మికాంతశర్మ, ఆరాధన కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య, రమణాచారి పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

మాదాపూర్, అక్టోబర్ 16: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మతేజ నితీశ్ అన్నారు. డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక బంద్‌కు ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ఇస్తుందని తెలియజేస్తూ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరిపి ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 2వేల మంది విద్యార్థులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి పిలుపునిస్తామన్నారు. డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక బంద్‌కు ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఒకే దఫాలో స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్స్ వేస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేస్తూ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం తీరు మార్చుకొని విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని,లేదంటే విద్యార్థులతో కలిసి పెద్దుత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మెకానిక్ అదృశ్యం

నేరేడ్‌మెట్, అక్టోబర్ 16: మెకానిక్ అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ సీఐ సందీప్‌కుమార్ కథనం ప్రకారం వినాయకనగర్ నల్లపోచమ్మ ఆలయ సమీపంలో ఉండే మహేశ్ (42) మెకానిక్ పనిచేస్తూ నివాసం ఉంటున్నాడు. ఈనెల 14న భర్త మహేశ్ మద్యం తాగి ఇంటికి వచ్చినందుకు భార్య మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఈనెల 15 ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లాడు. భార్య కుటుంబ సభ్యులు అతనికోసం వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

సీనియర్ జర్నలిస్టు నర్సింగ్‌రావుకు నివాళి

నర్సింగ్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సోమయ్య తదితరులు

చిక్కడపల్లి, అక్టోబర్ 16: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఫ్) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం నర్సింగ్‌రావు ప్రథమ వర్ధంతి బుధవారం కవాడిగూడలోని ఆయన నివాసం వద్ద నిర్వహించారు. టీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివాళులర్పించారు. సోమయ్య మాట్లాడుతూ నర్సింగ్‌రావు జర్నలిస్టుగా సమాజానికి జర్నలిస్టులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జర్నలిస్టులు వీరారెడ్డి, చిలుకురి అఖిలేశ్, నాగవాణి, కనకరాజు, సతీశ్, జహంగీర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నేత వి.శ్రీనివాస్‌రెడ్డి నర్సింగ్‌రావు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సీతాఫల్‌మండిలో పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, అక్టోబర్ 16: నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అధికారులకు సూచించారు. సీతాఫల్‌మండిలోని డబుల్ బెడ్రూంల వద్ద స్ట్రామ్ వాటర్ లైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.17లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరైనట్టు తెలిపారు. శ్రీనివాస్‌నగర్ మైడే మార్కెట్ నుంచి మార్కండేయనగర్ వరకు రూ.20లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, లక్ష్మి, రవి, బాలాజీ, సతీశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, చందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రోడ్లకు ప్రతిపాదనలు

బన్సీలాల్‌పేట్: డివిజన్‌లోని బోలక్‌పూర్, సుందర్‌నగర్ బస్తీల్లో కొత్త రోడ్ల ఏర్పాటు, చిన్న గల్లీల్లో ప్యాచ్‌వర్క్ పనుల ప్రతిపాదనల కోసం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈఈ ఆంజనేయులు, ఏఈ రాకేశ్ బుధవారం పర్యటించారు. సిబ్బందితో కలిసి కొలతలు తీసుకున్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు వెంకట్, శ్రీరాములు, నర్సింహ పాల్గొన్నారు.

కొలతలు తీసుకుంటున్న జీహెచ్ఎంసీ అధికారులు

గుర్తుతెలియని వృద్ధుడు మృతి

కాచిగూడ, అక్టోబర్ 16: రైల్వే ప్లాట్‌ఫామ్‌పై అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 60 ఏండ్ల వయసున్న గుర్తుతెలియని వృద్ధుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్-2 చివర్లో ఉంటూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడు నీలి రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, 5.3 అడుగుల ఎత్తు ఉన్నట్లు పేర్కొన్నారు. కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే.. నగరం ఆరోగ్యం

అల్లాపూర్: పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగి నగర వాసులంతా ఆరోగ్యంగా ఉంటారని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధి పర్వత్‌నగర్ ఫంక్షన్‌హాల్‌లో పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు జోనల్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈఎస్ఐ, ఎన్ఐఎన్, సీఎన్ఆర్ వారు కార్మికుల కోసం నిర్వహించిన వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అందుకు అనుగుణంగా మందులు కూడా పంపిణీ చేశారన్నారు.

IN THE COURT OF THE HON'BLE IST ADDL. JUNIOR CIVIL JUDGE COURT MEDAK AT : MEDAK
O.S.No. 718 of 2022

Between:
B.V.R. Prasad ...Petitioner/Plaintiff
And
Bakshi Jayaram & Others
...Respondent/Defendant's

To
1. K.Nageshwari, D/o. Late Bakshi Sreeramulu, W/o. Late K.Ramesh, Age: 48 Years, Occ: House wife, R/o. H.No. 1-9-252/7, Ramnagar, Hyderabad, Telangna (Defendant No: 5).
2. R.Padmaja, D/o. Late Bakshi Sreeramulu, Age: 45 Years, Occ: House Wife, R/o. SRT/90, S.R.Nagar, Hyderabad, Telangana (Defendant No: 6).

Whereas the above named plaintiff has filed the above suit for Partition against you and made you as Defendant and the Hon'ble Court has directed to publish this notice, to enable you to appear before the Hon'ble Ist Addl. Junior Civil Judge Court Medak, At : Medak in the above suit as such this Hon'ble Court pleased to post the above suit on Dated 30-10-2024 for your appearance. Therefore you are hereby requested to appear before the Hon'ble Ist Addl. Junior Civil Judge Court Medak, At : Medak at: 10.30 AM on Dated 30-10-2024 in person or by Pleader duly instructed to answer the claim, failing which the said suit will be heard and determined ex-parte.

(By order of the Court)
M/s. Aditya Law Firm
Laxmikantham T Vukkalkar,
Pawan T Vukkalkar, Manoj T Vukkalkar,
Vinay T Vukkalkar, Advocates
9704829022